# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 54    ప్రకాశం, ఆదివారం 23-11-2025    పేజీలు : 4    వెల. 2 /-














**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...** మార్కాపురంలోని కోర్టు సముదాయంలో నూతనంగా నిర్మించిన ఆరో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాలను వర్చువల్ విధానంలో ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్సింగ్ ఠాగూర్ కార్యక్రమానికి హాజరైన హైకోర్టు జడ్జిలు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, గన్నమనేని రామకృష్ణప్రసాద్, వై. లక్ష్మణరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.భారతి, జిల్లా కలెక్టర్ రాజబాబు, మార్కాపురం 6వ అదనపు న్యాయమూర్తి శుభవాణి...

## గిద్దలూరు లో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు







**క్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా...** గిద్దలూరు పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పలు హెూటళ్లలో అకస్మిక తనిఖీలు నిర్వహించారు.
హెూటళ్లలో తయారుచేస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన అధికారులు, పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. వంటశాలల్లో శుభ్రత లోపాలు లేకుండా చూడాలని, గడువు ముగిసిన పదార్థాలు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు అందించే ఆహారం సురక్షితంగా ఉండాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు తెలిపారు....

## నేడు అనంతపురం జిల్లాలో పర్యటించనున్న జగన్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి రేపు (23.11.2025) అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం 11.30 గంటలకు రాప్తాడు చేరుకుని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు వైయస్ జగన్ హాజరుకానున్నారు. అనంతరం మధ్యాహ్నం తిరుగు పయనమవుతారు.

## ఎమ్మెల్యేకావ్యకు ఆహ్వాన పత్రం



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** డిసెంబర్ 3న ఫిజియోథెరపీ కాలేజీ తొలి గ్రాడ్యుయేషన్ డేకావలి పట్టణంలోని శ్రీ లక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫిజియోథెరపీ కాలేజీలో డిసెంబర్ 3న జరగనున్న ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేయవలసిందిగా కాలేజీ యాజమాన్యం విద్యార్థులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఆహ్వానించారు.
ఈ సందర్భంగా కాలేజీ ప్రతినిధులు ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేసి, విద్యార్థుల తొలి పట్టాభిషేక వేడుకలో పాల్గొనవలసిందిగా కోరారు. గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం వైభవంగా నిర్వహించేందుకు కాలేజీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

## రాచర్ల ఆంజనేయస్వామి గుడిలో మాలాధారులకు భిక్ష ఏర్పాటు చేసిన ఎమ్మార్వో వెంకటేశ్వర్లు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....ప్రకాశం జిల్లా....** రాచర్ల మండలంలోని ప్రసిద్ధ రాచర్ల ఆంజనేయస్వామి ఆలయంలో, రాచర్ల తహసీల్దార్ లోకసాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి మాలాదారులకు మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో సంప్రదాయ విధానాలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలతో పాటు పలువురు అధికార వ్యవస్థ ప్రతినిధులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ప్రతి ఏడాది భక్తుల విశ్వాసంతో నిర్వహించే ఈ ఆంజనేయస్వామి భిక్ష కార్యక్రమం, రాచర్ల మండలంలో మతపరమైన, సాంప్రదాయపరమైన ప్రాధాన్యత కలిగివుండి, స్థానికులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
ఈ కార్యక్రమంలో రాచర్ల ఎంపీడీవో వెంకట రామిరెడ్డి, ఎస్సై కోటేశ్వరరావు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, రాచర్ల సమాఖ్య సహకార సంఘం అధ్యక్షుడు జీవనేశ్వర్ రెడ్డి,మండల వ్యవసాయ విస్తరణాధికారి ఇ. రజిత హాజరై భిక్ష కార్యక్రంలో భాగస్వాములయ్యారు.....

## ఎంపి మాగుంట చొరవ కలెక్టర్ రాజబాబు పత్రాలు కుటుంబ సభ్యులకు అందజేత



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి నగరానికి చెందిన మహమ్మద్ ఫర్హాన్ అనే విద్యార్థికి ప్రభుత్వం నుంచి చేయుత లభించింది. వినికిడి లోపంతో బాధపడుతున్న పర్హాన్క్ ఎంపీ నిధుల ద్వారా రూ 4,05,400 విలువ గల 7బిస్పీచ్ ప్రాసెసర్ యంత్రము మంజూర అయింది. దీనికి సంబంధించిన పత్రాలను విద్యార్థి కుటుంబ సభ్యులకుజిల్లా కలెక్టర్ రాజాబాబు అందజేశారు.

## పార్వతిపురం ఎమ్మెల్యే విజయ చంద్ర ను కలిసిన సీనియర్ రిపోర్టర్ గుండవరపు రమేష్



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**పార్వతీపురం శాసనసభ్యులువిజయచంద్రను కందుకూరు సీనియర్ రిపోర్టర్ గుండవరపు రమేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఐఏఎస్ తిరుమణి శ్రీ పూజ వివాహ వేడుకలు



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**యువ ఐఏఎస్ ల వివాహ వేడుక విశాఖపట్నం రిజిస్టర్ కార్యాలయంలో రెండు కుటుంబాల సమక్షంలో ఆత్మీయుల మధ్య రిజిస్టర్ వివాహం జరిగింది. ఆంధ్ర క్యాడర్ తిరుమణి శ్రీ పూజ ఐఏఎస్, మేఘాలయ కేడర్ ఐఏఎస్%జ%ఆదిత్య వర్మల వివాహం విశాఖపట్నం రిజిస్టర్ కార్యాలయంలో జరిగింది.

